ప్రజాశక్తి

గురువారం 26 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

కొండలనే తవ్వేస్తున్నారు..

- దర్శి-కురిచేడు మార్గంలో పాలకపక్ష నేతల నిర్వాకం
- రెవెన్యూ అధికారుల సహకారంతోనే యథేచ్ఛగా తవ్వకాలు

కొండను తవ్వేసిన దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అధికారాన్ని అడ్డుపెట్టుకొని సహజవనరులు.. ప్రకృతి సంపదను దోచుకోవడం పరిపాటైంది. ఇసుక కోసం వాగులు, వంకలను కాజేస్తున్నారు. ఇప్పుడు గ్రావెల్ కోసం పెద్దపెద్ద కొండలనే పిండి చేస్తున్నారు. యంత్రాలు పెట్టి కొండలను తోడేస్తున్నారు. కొండల చెంత ఉన్న చెట్లను కూడా నరికేస్తున్నారు. ప్రకృతి సంపదను నిలువునా నాశనం చేస్తున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా కొండలు పెద్దపెద్ద గోతులుగా మారాయి. ప్రొక్లెయిన్లతో భారీగా తవ్వకాలు చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా సాగే ఈ అక్రమదందాకు పాలకపక్షంలోని కీలకనేతలే అండదండలు అందిస్తున్నారు. ఎవరివాటాలు వాళ్లకు చేరుతున్నాయి. గ్రావెల్‌ను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. రూ.లక్షలు దండుకుంటున్నారు. దర్శి-కురిచేడు మార్గంలో ఉన్న కొండలన్నీ కొద్ది రోజుల్లో మాయమయ్యేలా ఉన్నాయి. ఎందుకంటే కొండలను తవ్వి గ్రావెల్‌ను తరలిస్తున్నారు. ప్రభుత్వం పరిధిలో ఉండే ఈ కొండలను తవ్వేందుకు ఎటువంటి అనుమతులు కూడా లేవు. ఇవ్వడానికి కూడా వీల్లేదు. ప్రభుత్వ అవసరాల కోసం కలెక్టర్ ఆదేశాలతోనే తవ్వకాలకు అనుమతి ఉంటుంది. బోధనంపాడు సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కొండలన్నీ నామరూపాల్లేకుండా పోతున్నాయి. కొండలకు పెద్ద పెద్ద యంత్రాలను పెట్టి జోరుగా తవ్వుతున్నారు. కొండలతో పాటు ఎడబ్ల్యు భూముల్లోనూ తవ్వకాలు చేస్తున్నారు. తర్వాత ఈ భూములను చదునుచేసి ఆక్రమిస్తారు. రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లుగా ఉన్నారు. స్థానికంగా ఉండే విఆర్‌ఒలు ఏం చేస్తున్నారంటే పాలకపక్ష నేతలకు అన్ని రకాలుగా సహకరిస్తున్నారు. ఉన్నతాధికారులను కూడా మభ్యపెట్టి ఈ అక్రమాలకు అన్ని రకాలుగా అండదండలు అందిస్తున్నారు. దీంతో కొండలను తవ్వేవారికి అధికారులే అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నారనే విమర్శలున్నాయి. వీటిని అడ్డుకునే సాహసం కూడా చేయలేకపోతున్నారు. గ్రావెల్‌ను తవ్వి అక్కడ నుంచి తరలిస్తున్నారు. టిప్పర్‌ను రూ.4500కు అమ్ముతున్నారు. దీన్ని ▶ 2లో

కామాంధుడికి ఉరి

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

నిందితుడు సిద్ధయ్య (ఫైల్)

- బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరి శిక్ష వేస్తూ ప్రత్యేక కోర్టు తీర్పు
- విచారణలో చురుగ్గా పనిచేసిన పోలీసులు
- అభినందించిన ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

కామంతో కళ్లు మూసుకుపోయిన దుర్మార్గుడు ఓ చిన్నారిపై అత్యాచారం చేయడమే కాక దారుణంగా హతమార్చాడు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నిందితుడికి ఉరే సరి అని ప్రకాశం జిల్లా ప్రత్యేక కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. ఎస్‌పి మల్లికగర్గ్ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 18 నెలల్లో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసి.. సరైన సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించిన పోలీసు అధికారులను అభినందించారు.

ఎస్‌పి కథనం ప్రకారం.. 2021 జులై 8న గిద్దలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కుమార్తె(7) తోటి పిల్లలతో ఆడుకోవడానికి వెళ్లింది. రాత్రయినా తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు గిద్దలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గిద్దలూరు సిఐ ఫిరోజ్ తన సిబ్బందితో వెంటనే అంబవరం గ్రామానికి చేరుకొని తప్పిపోయిన చిన్నారి వివరాలు సేకరించారు. చిన్నారి కోసం వెతకగా గ్రామ శివారులోని డ్రైనేజీ కాల్వలో ప్లాస్టిక్ సంచిలో చిన్నారి మతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై గిద్దలూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకున్న ప్రకాశం జిల్లా ఎస్పీ కేసును సమగ్రంగా దర్యాప్తు చేయాలని, సరైన భౌతిక ఆధారాలను సేకరించి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని గిద్దలూరు సిఐని ఆదేశించారు. సిఐ ఫిరోజ్ సరైన భౌతిక ఆధారాలను సేకరించి, ఆ గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించారు. బాలికకు దగ్గరి బంధువైన 30 ఏళ్ల దూదేకుల సిద్ధయ్య తన భార్య వెళ్లిపోవడంతో ఒక్కడే అదే గ్రామంలో అదే వీధిలో ఉంటున్నాడు. చిన్నారి కనిపించకుండా పోయిన రోజు నుంచే గ్రామం విడిచి వెళ్లిపోవడంతో ఈ నేరంలో సిద్ధయ్య పాత్రపై పోలీసులకు అనుమానం వచ్చింది. సిఐ ఒంగోలు నుంచి క్లూస్ టీమ్‌ను పిలిపించి.. ట్రాక్ చేయగా స్నిఫర్ డాగ్ నేరం జరిగిన ప్రదేశం నుండి సిద్ధయ్య ఇంటికి వెళ్లింది. అక్కడ రక్తపు మరకలు కలిగిన దుప్పటి, సైకిల్ మరియు పిల్లల చెప్పులు కనుగొన్నారు. కేసును ▶ 2లో

ఐరిష్ వేస్తారు..

ఆపై అడ్రస్ ఉండరు..

- ఒఎంసిలో మెజారిటీ ఉద్యోగుల తీరు ఇదీ..
- ఎవరెక్కడ పనిచేస్తున్నారో పర్యవేక్షణ శూన్యం
- ఉన్నతాధికారుల అలసత్వాన్ని ఆసరా చేసుకుంటున్న కొందరు ఘనులు

ఆఫీస్ టైంలో కార్పొరేషన్ కార్యాలయం, డిస్పాచ్‌లో ఖాళీగా ఉన్న కుర్చీలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

'ఉదయాన్నే ఆఫీస్‌కు ఠంఛనుగానే వస్తారు.. ఐరిష్ వేస్తారు.. నలుగురికీ కనపడి పలుకరిస్తారు. ఆ తరువాత అడ్రస్సుండరు.. ఆఫీస్ పరిసరాల్లో చూద్దామన్నా కనిపించరు.' ఇదీ ఒంగోలు నగరపాలక సంస్థలో మెజారిటీ ఉద్యోగుల పనితీరు. వీరంతా ప్రతినెలా రూ.వేలు, రూ.లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు. కమిషనర్, ఇతర సెక్షన్ హెడ్‌లతో కలిపి నగరపాలక సంస్థలో 117మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మినిస్టీరియల్ స్టాఫ్ 50 మంది వరకు ఉన్నారు. వీరిలో సుమారు పది మంది అటెండెన్స్ వేసుకొని పని చేయకుండా డుమ్మా కొట్టేవారు ఉన్నారనేది బహిరంగ రహస్యం. ఇక అవుట్ డోర్‌లో పనిచేసేవారిలో సుమారు 20 మంది వరకు మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వారిష్టం వచ్చినప్పుడు రావడం, ఇష్టం వచ్చినప్పుడు పోవడం పరిపాటిగా మారిందని సహచర ఉద్యోగులే చెబుతున్నారు. నలుగురైదురుగు ఉద్యోగులు అస్సలు ఎక్కడ పనిచేస్తున్నారో కూడా అర్ధంకాని పరిస్థితి. కానీ ప్రతినెలా ప్రభుత్వం నుంచి జీతం మాత్రం తీసుకుంటున్నారని తెలిసింది.

ఎవరెక్కడ పనిచేస్తున్నారు.? ఏం పని చేస్తున్నారు.? వారు నిత్యం సీట్లలో ఉంటున్నారా..! లేదా..? ఫీల్డ్‌లో పనిచేస్తున్నారా..! లేదా..? అని సెక్షన్ హెడ్‌లుగా ఉన్న ఉద్యోగులు పర్యవేక్షించాలి. కానీ ఆ పని జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది ఉద్యోగులు సెక్షన్ హెడ్‌ల ఆశీస్సులతోనే దర్జాగా పనిచేయకుండా తిరుగుతున్నారని సమాచారం. కొంతమంది ఉద్యోగులు మాత్రమే నిజాయతీగా వారికి వ్యక్తిగత పనులున్నప్పుడు సెలవు పెడుతున్నారు. మెజారిటీ ఉద్యోగులు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలకు పరిమితం అవుతున్నారు. పనిచేయని వారి మీద చర్యలు తీసుకోవాల్సిన ▶ 2లో

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుంటే..

అండగా ఉంటారు..

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

రానున్న శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించుకుంటే.. వారు ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటు ప్రజలకు అండగా ఉంటారని శాసనమండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. బుధవారం నాడు జనవిజ్ఞానవేదిక నాయకులతో శింగరాయకొండ మండలం, మూలగుంటపాడులో డాక్టర్ బి.హరిబాబు నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో పిడిఎఫ్ అభ్యర్థులుగా ప్రజల పక్షాన ఉద్యోగులకు అండగా నిలబడ్డామని. అలా నిలబడటం వల్లనే ఎన్నో పనులు చేశామన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు జరుగుతున్న శాసనమండలి ఎన్నికలలో చాలా మార్పులు ఉన్నాయన్నారు. దీనిని ఎదుర్కొనేందుకు అందరూ పని చేయాలన్నారు. పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించేందుకు అందరూ పని చేయాలన్నారు. కొందరు దొంగ ఓట్లు చేర్పించి గెలవాలన్న ఆలోచనలో ఉన్నారని, దానిని ఎదుర్కోవాలని వివరించారు. ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఓట్లు చేర్చడం వల్ల ఇబ్బందులు లేవని, దీనిలో కొన్ని దొంగ ఓట్లు కూడా ఉన్నాయని, వాటిని గమనించాలన్నారు. ప్రతి ఓటర్ వద్దకూ వెళ్లాలని సూచించారు. వీరి వెంట డాక్టర్ బి హరిబాబు, జె కేశవరాజు, టి రామ్మూర్తి, కోటపాటి నారాయణ, వి ఆనంద్ తదితరులు ఉన్నారు.

కామాంధుడికి ఉరి

(మొదటిపేజీ తరువాయి)

త్వరితగతిన విచారణ చేపట్టాలని దిశ డీఎస్పీ ధనుంజయుడును ఎస్పి ఆదేశించారు. దిశ డీఎస్పీ ధనుంజయుడు కేసు తదుపరి దర్యాప్తును చేపట్టి 48 గంటల్లో నిందితుడు సిద్ధయ్యను అరెస్టు చేసి.. అతడిని గట్టిగా విచారించారు. తన భార్య వెళ్లిపోవడం వల్ల.. చిన్నారిపై ఎలాగైనా అత్యాచారం చేయాలనే ఉద్దేశంతో ఆ చిన్నారి ఆడుకోవడం చూశానని, చిన్నారికి డబ్బు ఇస్తానని చెప్పి ఇంటికి రప్పించి, తన ఇంట్లోకి తీసుకెళ్ళి అత్యాచారానికి పాల్పడ్డానని సిద్ధయ్య చెప్పారు. బాలిక నొప్పిని తట్టుకోలేక, ఏడుపు ప్రారంభించినప్పుడు, చిన్నారి తలను మంచం ఫ్రేమ్ కు కొట్టానని, విషయం బయటకు పొక్కితే అరెస్టు అవుతానని అనుమానించి చిన్నారిని హత్య చేశానన్నారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా, ఆధారాలు తారుమారు చేయాలనే ఉద్దేశంతో చిన్నారి మతదేహాన్ని ప్లాస్టిక్ సంచిలో చుట్టి సైకిల్పై తీసుకెళ్లి గ్రామ శివారులోని డ్రైనేజీ కాల్వ పొదల్లో పడేసి పరారయ్యానని నిందితుడు ఒప్పుకున్నాడు. నిందితుడు సిద్ధయ్యను పోలీసులు పోక్సో చట్టం-2012 కింద అరెస్టు చేసి.. నేరాలు త్వరిత విచారణ జరిపే ప్రకాశం జిల్లా ప్రత్యేక కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. 18 నెలల స్వల్ప వ్యవధిలో, స్పీడ్ ట్రయల్ను పర్యవేక్షించి, సాక్షులందరికీ క్షుణ్ణంగా విచారించి, కోర్టులో సరైన మరియు తగిన సాక్ష్యాలను సమర్పించి, ప్రాసిక్యూషన్లో కీలకపాత్ర పోషించగా నేరం రుజువైంది. నిందితుడు చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు తేలింది. న్యాయమూర్తి సోమశేఖర్ నిందితుడికి ఉరి శిక్ష విధించారు.

ఈ కేసులో సరైన ఆధారాలు సమర్పించి చురుగ్గా పనిచేసి నిందితుడికి శిక్షపడే విధంగా కృషి చేసిన ఎయస్పి కె.నాగేశ్వరరావు (అడ్మిన్), అప్పటి దిశ డిఎస్పి ధనుంజయుడు, ఇప్పటి డిఎస్పి పల్లంరాజు, గిద్దలూరు సిఐ ఎండి ఫిరోజ్, అదనపు పిపి రామేశ్వరరెడ్డి, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

ఆపై అడ్రస్ ఉండరు..

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారు. ఫీల్డ్ స్టాఫ్ పరిస్థితి పక్కనపెడితే ఆఫీసు కేంద్రంగా పనిచేసే వారిలో ఎవరెవరు ఈ తరహాలో దర్జాను వెలగబెడుతున్నారో ఉన్నతాధికారులకు సమాచారం ఉన్నట్లు తెలిసింది. అయినా వారిమీద ఎలాంటి చర్యలు లేకపోవడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇంజినీరింగ్ సెక్షన్లో పనిచేసే 235 మందిలో సుమారు 30 మంది వారు ఉద్యోగంలో చేరినప్పటి నుంచి కనీసం ఒక్కరోజు కూడా పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించిన ధాఖలాలు లేవని సమాచారం. పార్కులు, మొక్కల్లో పనిచేస్తున్నట్లు వారి పేర్లు ఆఫీసు రికార్డుల్లో ఉంటున్నాయి. వారు పనిచేయాల్సిన ప్రదేశానికి వెళ్లి చూస్తే కనిపించని పరిస్థితి ఉందని తోటి ఉద్యోగులు చెబుతున్నారు. కొంతమంది కనీసం ఆఫీసుకు వచ్చి ఐరీష్ దిగకపోయినా వారికి ప్రతినెలా జీతం రాస్తున్నారని తెలిసింది.

గతంలో ఆఫీసు కేంద్రంగా పనిచేసే ఉద్యోగులు, గుమస్తాలపై పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉండేది. ప్రస్తుతం అది కొరవడిందనే విమర్శలు ఉన్నాయి. దీన్ని ఆసరా చేసుకొని అన్నీ సెక్షన్లలో కొంతమంది ఉద్యోగులు వారి ఇష్టానికి పనిచేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి ప్రస్తుత కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు బాధ్యతలు తీసుకున్న తరువాత ఆఫీసు అడ్మినిస్ట్రేషన్ మీద సరైన దృష్టి పెట్టడంలో లోపం ఉందనే విమర్శ ఉంది. ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగాలలో పనిచేసే వారిని సరైన రీతిలో పని చేయించడంలోనూ విఫలమయ్యారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

వెదుళ్లపల్లిలో 'గడపగడపకూ'

ప్రజాశక్తి-బాపట్లరూరల్

మండల పరిధిలోని వెదుపల్లి పంచాయతీ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి గడపగడపకూ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళానికి సంఘీభావంగా పాదయాత్ర

ప్రజాశక్తి - కర్లపాలెం

బాపట్ల నియోజకవర్గంలో టిడిపి గెలుపు తథ్యమని టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. వైసిపి ప్రభుత్వ వైఖరితో ఇబ్బందులు పడుతున్న అన్నివర్గాల ప్రజలకు అండగా నిలబడి వారికి భరోసా కల్పించేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27న కుప్పం నుంచి చేపడుతున్న యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద నుంచి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వరకూ టిడిపి శ్రేణులతో కలిసి బుధవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారికి ధైర్యం చెబుతూ టిడిపి ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న టిడిపి నాయకులు

29న కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లే పట్టనంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ వీధిలో వేంచేసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనా రుషి స్వామి వారి కల్యాణ మహోత్సవం ఈనెల 26 నుంచి 29 వరకూ నిర్వహిస్తున్నట్లు పద్మశాలియ బహుత్తమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మునగాల నాగేశ్వరరావు. ఆర్‌వి కాళేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. 26న రాత్రి 9 గంటల 35 నిమిషాలకు శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 27న సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి ఉత్సవమూర్తుల రథోత్సవం(ఊరేగింపు) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28న స్వామివారి వసంత సేవ, 29న మధ్యాహ్నం 11 గంటలకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

బల్లికురవలో ఫ్రీరిపబ్లిక్‌డే వేడుకలు

ప్రజాశక్తి -బల్లికురవ

మండల ప్రగతిలో ప్రతి ఉద్యోగి కీలకమే నని. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేసి మండల ప్రగతిలో భాగస్వామ్యం అందరూ కావాలని ఎంపిడిఒ కృష్ణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఫ్రీ రిపబ్లిక్ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన 60 మందిని ఉత్తమ ఉద్యోగులను గుర్తించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఇఒఆర్‌డి సీతామాలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి- కొత్తపట్నం

మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

అర్హులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి కోరారు. స్థానిక కార్యాలయంలో సిపిఎం నాయకుడు ప్రకాశం అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి స్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో నివాసముంటున్న వారికి పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. కష్ణ, పి. వెంకటేశ్వర్లు, టి. రమణయ్య,

కొండలనే తవ్వేస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

రియల్ఎస్టేట్ యజమానులు వేసే ప్లాట్లకు తోలుతున్నారు. ఎందుకంటే వెంచర్లు వేసే పొలాల్లో ఈ ఎర్ర గ్రావెల్ వేస్తే రోడ్లు కూడా అందంగా కనిపిస్తాయి. అందువల్ల దీనికి మంచి గిరాకీ ఉంది. కొత్తగా నిర్మాణాలు చేసేవారికి లెవలింగుకు కూడా ఇదే వాడతారు. ఇపుడు ఎక్కడ చూసినా గ్రావెల్‌కు మంచి డిమాండ్ ఉంది. ఏదేమైనా కొండలను పిండి చేసే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందా? లేదా? అనేదీ అధికారులే చెప్పాలి. జిల్లాలో అనేక చోట్ల కొండలను తవ్వుతున్నారు. వీటిపైనా జిల్లా అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. నిఘా కోసం ఎన్ని విభాగాలున్నా సమర్ధవంతంగా విధులు నిర్వహించనందునే ఇలాంటి అక్రమాలు కొనసాగుతున్నాయి. కొండలను కాజేస్తున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

దావాసమను
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెంబర్ : 967/2019

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెప్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ కోర్టు బ్రాంచ్ ఒంగోలు ...ప్లైంటిఫ్
వర్సెస్
M.రంగస్వామి అండ్ అదర్స్ ......డిఫేండెంట్స్

To
1) మందగారి రంగస్వామి, తండ్రి తెలియదు
డోర్ నెంబర్ : 58-12-10,సంతపేట ఒంగోలు
3) రొడ్డ రాకేష్ @ మందగారి రాకేష్ తండ్రి రంగస్వామి, డోర్ నెంబర్ :58-12-10, సంతపేట, ఒంగోలు

వాది మీ వగైరాలపై బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేయగా మీ నోటీస్ నిమిత్తం తేది 03-02-2023 కి వాయిదా వేసినారు సదరు వాయిదా రోజున ఉదయం 10:30 కి పై కోర్టు లో స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపనలు తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
R.V.S భరద్వాజ
వాది తరపున అడ్వకేటు
ఒంగోలు.

దావాసమను
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెంబర్ : 859/2019

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెప్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ అంజయ్యరోడ్,ఒంగోలు ...ప్లైంటిఫ్
వర్సెస్
Y.శివకుమారి ......డిఫేండెంట్

To
ఎలమంచిలి శివకుమారి, తండ్రి బాపూజీ చౌదరి,
డోర్ నెంబర్ : 37-1-188A, నియర్ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, ఒంగోలు

వాది బ్యాంకు వారు మీపై లోను బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేయగా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనని కారణంగా ప్రకటన ద్వారా నోటీస్ నిమిత్తం తేది : 03-02-2023కి వాయిదా వేసినారు సదరు వాయిదా రోజున ఉదయం 10:30 కి పై కోర్టు లో స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపనలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
R.V.S భరద్వాజ
వాది తరపున అడ్వకేటు
ఒంగోలు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి -భట్టిప్రోలు

గర్భిణులు, బాలింతలకు గ్రామ సర్పంచి దారా రవికిరణ్మయి, సిడిపిఒ మాణిక్యం చేతులమీదుల పౌష్టికాహారం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఉన్నిసా, అంగన్‌వాడీ కార్య కర్త దుర్గ, పాఠశాల హెచ్ఎం సుబ్బారావు పాల్గొన్నారు.

టిడిపి కమిటీలు నియామకం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచనల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు పలు కమిటీలను ప్రకటించారు. పట్టణ తెలుగు యువత అధ్యక్షులడిగా షేక్ మస్తాన్ బాబు, ప్రధాన కార్యదర్శిగా నల్లూరి అన్వేష్ కష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడిగా గుంజి అనిల్, ప్రధాన కార్యదర్శిగా కొపోల్లు వెంకటరావు, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా షేక్ సూరజ్, ప్రధాన కార్యదర్శిగా రబ్బానీని నియమించారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA NO : 288/22
ఇన్
IA NO : 368/19
ఇన్
OS NO : 21/15

గాలెం పాపారావు ...పిటిషనరు
వర్సెస్
రావూరి వేంకట సుభాషిణి ...రెస్పాండెంట్

To
రావూరి వెంకట సుభాషిణి, భర్త శ్రీనివాసులు,
ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగి, అల్లూరు గ్రామం,
కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా

పై దావా లో పిటిషన్ దాఖలు చేయగా నీ నోటీసు నిమిత్తం తేది 06-02-2023 కి వాయిదా అయివున్నది. కావున నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట ఆ రోజు ఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడును

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
జి.నాగిరెడ్డి
పిటిషన్ తరపు న్యాయవాది,
ఒంగోలు

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం :134/2022

మునగాల వెంకట రమణకిషోరు ...వాది
వర్సెస్
చేపూరి బాల వెంకట నరసింహారావు అలియాస్ బాబు ... ప్రతివాది

టు,
చేపూరి బాల వెంకటనరసింహారావు అలియాస్ బాబు తండ్రి లక్ష్మీనారాయణ ఓబులశెట్టి వారి వీధి పొదిలి టౌను పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
అనువారికి,

పై నంబరు దావాలో పరిహార నిమిత్తం వాది, నీ మీద దావా దాఖలు చేసినందున నీ హాజరు నిమిత్తం పైకోర్టువారు నీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా తేదీ: 01-02-2023ది అయిఉన్నది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెయపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ :01-02-2023
పొదిలి
తేదీ: 25-01-2023 ఇట్లు
టి.రామమోహన్‌రావు,
బి.ఏ, బి.ఎల్,
అడ్వకేట్, పొదిలి,
సెల్ :9885636729

చదువుతోనే ఎస్‌టిల జీవితాల్లో మార్పు

ఎపి ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

ఎస్‌టి జీవితాలు, ఆర్థిక వ్యవస్థలో మార్పు రావాలంటే విద్యతోనే సాధ్యమని ఎపి ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు తెలిపారు. బాపట్ల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా స్థానిక ఇంటిగ్రేటెడ్ గిరిజన బాలికల సంక్షేమ వసతి గహాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గహంలో అందుతున్న భోజనం, వసతి సదుపాయాలపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. వసతి గహంలో విద్యనభ్యసించడానికి పేద విద్యార్థినులకు అనుకూలమైన పరిస్థితులపై ఆయన ఆరాతీశారు. తరగతుల వారీగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థినుల సంఖ్య తక్కువగా ఉండడంపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. 323 సీట్ల సామర్థ్యం ఉన్న వసతిగహంలో కేవలం 125 మంది విద్యార్థినులు ఉండడంపై ఆరా తీశారు. వసతిగహ నిర్వహణపై

విద్యార్థినితో మాట్లాడుతున్న కుంబా రవిబాబు

సంబంధిత అధికారులను వివరాలు అడగ్గా సమాచారం లేదనడం, దస్త్రాలు అందుబాటులో లేవని చెప్పడంతో ఆయన అసంతప్తి వ్యక్తంచేశారు. పదో తరగతి విద్యార్థినులతో ఆంగ్ల పాఠ్యపుస్తకాలను చదివించారు. విద్యార్థినులు సక్రమంగా చదవలేకపోవడంతో అధికారులు ఏం చేస్తున్నారని తప్పుపట్టారు. గత ఏడాది పదో తరగతి ఉత్తీర్ణత దస్త్రాన్ని ఆయన పరిశీలించారు. 122 మందికిగాను 74 మంది మాత్రమే ఉత్తీర్ణులు కావడం ఏమిటని అధి కారులను నిలదీశారు. ఉత్తీర్ణత 56 శాతానికి మించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమన్నారు. విద్యార్థినులకు వండి పెట్టే అల్పాహారం, భోజనం మెనూ చార్ట్ లేకపోవడంపై సిబ్బందిని మందలించారు. నాల్గవ తరగతి ఉద్యోగి డి.ధనలక్ష్మిని ఇన్‌ఛార్జి వసతిగహ సంక్షేమ అధికారి (వార్డెన్)గాఎలా నియమించారని డిటీ డబ్ల్యుఒను ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ఉన్నతాధికారులతో ఆయన ఫోనులో మాట్లాడి నాల్గవతరగతి ఉద్యోగిని తొలగించి హెచ్‌డబ్ల్యుఒను నియమించాలని సూచించారు. గిరిజన వసతిగహాలలో విద్యాప్రమాణాలు దిగజారడానికి అధికారుల పర్యవేక్షణ లోపమన్నారు. వసతిగహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి షేక్ సైదా దస్తగిరి,డిఎస్‌పి ఎ. శ్రీనివాసరావు, వసతి గహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఇష్టంతో అధిరోహించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - చీరాల

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత సాధిం చేందుకు వివిఎస్ ఇనిస్ట్యూట్‌లో కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులు తమ లక్ష్యాన్ని ఇష్టంతో అధి రోహించాలని ఈపూరుపాలెం ఎస్ఐ పి. జనార్దన్ తెలిపారు. వివిఎస్ ఇన్స్టిస్టూట్ అభ్యర్థులకు ప్రత్యేక హోచులను ఏర్పాటు చేసి గ్రౌండ్ ప్రాక్టీసును ద్వారా శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. స్థానిక ఆటోనగర్ లో ఏర్పాటు చేసిన గ్రౌండ్‌లో ప్రాక్టీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో స్థానిక ముంత వారి సెంటర్లో వివిఎస్ కోచింగ్ ఇన్సిస్టూట్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు నాణ్యమైన ఫ్యాకల్టీలతో

శిక్షణను ప్రారంభిస్తున్న ఎస్ఐ జనార్దన్

బోధన అందించి ఉద్యోగ అవకాశాల వైపు విద్యార్థులను నడిపిస్తున్న కోచింగ్ డైరెక్టర్ నక్కల కోటేశ్వరరావు సేవలను అభినం దించారు. వివిఎస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అభ్యర్థులు చదువుతోపాటు గ్రౌండ్ ప్రాక్టీస్ కూడా పూర్తిస్థాయిలో ప్రిపరేషన్ కావాలన్నారు. కార్యక్రమంలో పిఇటి ఉదయ్ భాస్కర్, నక్కల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ కళాశాలకు ప్రశంసా ప్రత్రం

ప్రజాశక్తి-వేటపాలెం

అధిక సంఖ్యలో ఓట్లు చేర్పించినందుకు సెయింట్ ఆన్స్ కళాశాల ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు చేతులు మీదుగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.జగదీష్‌బాబు బుధవారం ప్రశంసా పత్రాన్ని అందుకొన్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ లక్ష్మీశివజ్యోతి పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలించిన డిపిఒ

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో తడిచెత్త, పొడిచెత్త సేకరణ కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని జిల్లాపంచాయతీ అధికారి నారాయణరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ గతంలో కేటాయించిన స్థలానికి తోడు అదనం మరి కొంతం కేటాయించాలని తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డికి సూచించారు. స్థలం కేటాయిస్తే వెంటనే నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కుమారి, తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి బుచ్చిబాబు, ఎపిఒ ధనుంజయ్ వర్మ తదిరులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారులకు సబ్సిడీపై రుణాలు ఇవ్వాలి

రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పి.కొండయ్య

ప్రజాశక్తి -చీరాల

రజకులకు సామాజిక రక్షణ చట్టం అమలు చేసి, చేతి వత్తిదారులకు సబ్సిడీపై రుణాలు అందజేయాలని రజక వత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పి.కొండయ్య కోరారు. మత్స్య ,రజక, క్షౌవర, కల్లుగీత, చేనేత, వడ్డెర, మేకల గొర్రెల పెంపకం వృత్తిదారులు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న విజయవాడ రాఘవయ్య పార్క్ వద్ద ఉన్న మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో చేతి వత్తి దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాని రజక వత్తిదారుల సంఘం నాయకులు జి. బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వత్తిదారుల ఫెడరేషన్‌లకు నిధులు ఇచ్చి విధి విధానాలు ప్రకటించాలన్నారు. కులగణన చేపట్టాలని కోరారు.అనంతరం బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ఊటుకూరి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకుడు బాబూరావు, కెవిపిఎస్ నాయకుడు జయరాజ్, చేనేత కార్మిక సంఘం

మాట్లాడుతున్న పి. మాలకొండయ్య

నాయకుడు వై.రాధ, వడ్డెర సంఘం నాయకుడు కుంచాల రాజా, విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎం.బాలాజీ, రజక వత్తిదారుల సంఘం నాయకులు రాఘవయ్య, అనిల్ కుమార్ , విశ్రాంత అధ్యాపకులు డి. నారపురెడ్డి మాట్లాడారు. రజక వత్తి దారుల పై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు అత్యాచారాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సమరయాత్రను జయప్రదం చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం చేపడు తున్న సమరయాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్ష కార్య దర్శులు పి. మనోజ్ కుమార్, బి.ఆర్య కోరారు. విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ చీరాలలోని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల వద్ద వాల్ పోస్టర్లను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాదిమంది విద్యార్థులు, యువతకు భవిష్యత్తు అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకై విద్యార్థి, యువజన సంఘాల మరియు ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర బస్సు యాత్రను ఈనెల 25న హిందూపూర్ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఈనెల 28 ,29 తేదీలలో బాపట్ల జిల్లాలోకి రానున్నట్లు తెలిపారు. 2014లో ఆంధ్రప్రదేశ్

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నుంచి తెలంగాణను విడిపిస్తున్నప్పుడు నాటి కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ఆంధ్రప్రదేశ్ అభివద్ధి కోసం ప్రత్యేక హోదా హామీను పార్లమెంట్ సాక్షిగా ఇచ్చినట్లు తెలిపారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడిచిన రాష్ట్ర అభివద్ధి కోసం నిధులు ఇవ్వకుండా ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పట్ల కర్కశంగా వ్యవహరిస్తుదని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాభివద్ధి, పరిశ్రమలు నెలకొల్పడం కోసం ప్రత్యేక హోదా కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడి సాధించాలన్నారు. అందుకు విద్యార్థి యువజన సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకుడు కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిని చంపిన కొడుకు..

ప్రజాశక్తి-పుల్లలచెరువు

కన్నకొడుకే తల్లి గొంతు కోసిన దారుణ ఘటన పుల్లల చెరువు మండల ముటుకుల పంచాయతీ పరిధిలోని తెల్లగట్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... నాలుగు రోజులు క్రితం కొప్పెన బోయిన వెంకటేశ్వర్లు తన భార్యతో గొడవ పడి కొట్టాడు. దీంతో అతని భార్య ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో బోయిన వెంకటేశ్వర్లును తల్లి కొప్పెన బోయిన హనుమమ్మ (63) మందలించింది. ఆగ్రహించిన వెంకటేశ్వర్లు కత్తితో తల్లి గొంతు కోశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సిఐ మారుతీ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐ వేముల సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -శింగరాయకొండ

రైలు నుంచి జారి పడిన ఘటనలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శింగరాయకొండ రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. మృతుడు సుమారు 30 సంవత్సరాల వయసు గల వ్యక్తిగా గుర్తించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఒంగోలు జిఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ రామారావు ఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

యువకుడికి గాయాలు

ప్రజాశక్తి అద్దంకి

చెట్టు తొలగిస్తున్న సమయంలో ఖాళీగా ఉన్న విద్యుత్ స్తంబం విరిగి పడటంతో ఓ యువకుడికి తీవ్ర గాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కొటికలపూడి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం...కొందరు చెట్టు తొలగిస్తున్నారు. అదేసమయంలో చెట్టు కొమ్మల బరువుకు ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంబం విరిగిపడింది. దీంతో తన్నీరు తిరుపతియ్యకు తలకు తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న సామగ్రి

సారా తయారీ కేంద్రాలపై దాడులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - చీరాల

చీరాల నియోజకవర్గంలో అక్రమ మద్యం, నాటుసారా ఏరులై పారుతుందని 'గోవా టు చీరాల' మద్యం అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో మంగళవారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి చీరాల రూరల్ పోలీసులు స్పందించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నాటుసారా స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించారు. ఈపూరుపాలెం ఎస్ఐ పి. జనార్దన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. అందులో భాగంగా మండల పరిధిలోని బోయిన వారిపాలెం గ్రామ శివారులో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. నాటుసారా తయారీ సామగ్రి, 1200 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా నాటు సారా తయారీ చేస్తుంటే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. నాటు సారా తయారీ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ఉద్యోగాలకు సిఇసి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

బెంగళూరుకు చెందిన టాప్ అకాడమీ స్టాఫ్‌వేర్ కంపెనీ ఆధ్వర్యంలో చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 8మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు సూఫియాన్ ఖాన్, షాహిద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత, సాంకేతిక నైపుణ్యంపై పరీక్షలు నిర్వహించారు. ముఖాముఖీ అనంతరం ఎనిమిది మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసి ధవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ బషీర, సిఎస్‌సి హెచ్‌ఒడి డాక్టర్ సౌజన్య , ట్రిపుల్‌ఇ హెచ్‌ఒడి ప్లేస్మెంట్ ఆఫీసర్ బాజీ షాహిద్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్, కళాశాల ప్రతినిధులు తదితరులు అభినందించారు.

ఆక్రమణ దారుడికి నోటీసులు

ప్రజాశక్తి -భట్టిప్రోలు

స్థానిక కూరగాయల మార్కెట్‌లో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా రెండు దుకాణాలు అధికార పార్టీకి చెందిన నాయకుడు వేల్పురి బాల సుబ్రహ్మణ్యం ఆక్రమించాడు. దీంతో కూరగాయల దుకా ణాన్ని ఖాళీ చేయాలని కోరుతూపంచాయతీ కార్యదర్శి రాంకుమార్ బుధవారం నోటీసులు జారీ చేశాడు. కూరగాయల మార్కెట్ లోని దుకాణాలను పంచాయతీ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించి వచ్చే ఆదాయాన్ని ప్రజాపయోగలకు వినియోగిస్తుంటారు. ఈ దుకాణాలకు గతంలో వేలం పాట నిర్వహించారు. అయితే ఎవరూ ముందుకు రాలేదు. దీంతో అవి ఖాళీగా ఉన్నాయి. బాల సుబ్రహ్మణ్యం వాటిని ఆక్రమించి వేరే వారికి అప్పగించి వ్యాపారాలు నిర్వహిస్తున్నాడు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు ఆ దుకాణాలను ఖాళీ చేయాలని అనేక సార్లు చెప్పారు. అయినప్పటికీ ఆయన వినిపించుకోలేదు. మంత్రి నాగార్జున ఆ దుకాణాలను వినియోగించు కోవాలని తనకు చెప్పారని బదులు సమాధానం చెబుతున్నాడు. చట్టం ప్రకారం నోటీసులు అందజేసినట్లు కార్యదర్శి రాంకుమార్ తెలిపారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

భట్టిప్రోలు : బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30,31న తలపెట్టిన అల్ ఇండియా బ్యాంక్ సమ్మెను జయ ప్రదం చేయాలని కోరుతూ స్థానిక స్టేట్ బ్యాంకు ఉద్యోగులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షను విధానం అమలు చేసి, వేతనాలు పెంచాలని కోరారు. వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ లింగారెడ్డి, అకౌంటెంట్ వెంకట సుబ్బయ్య, క్యాష్ ఇన్‌ఛార్జి ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు

విద్యుత్ ఉపకేంద్రంలో తనిఖీ

చీరాల : చీరాల డివిజన్ ఏరియా వైద్యశాల కాంపౌండ్ లోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఎపిసిపిడిసిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కెవి. సత్యనారాయణ మంగళవారం ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపకేంద్రములోని పరికరాలు వాటి పనితీరును పరిశీలించి ఆపరేటర్లకు, ఇంజినీర్లకు తగు సూచనలు చేశారు. అనంతరం చీరాల డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు వసూలు నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. అనంతరం చీరాల మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివద్ధి పనులపై సమీక్షిచారు. ఈ సమావేశంలో చీరాల విద్యుత్ ఇఇ సూర్యప్రకాష్, డిఇ శ్రీనివాస రావు, వేటపాలెం డిఇ జె. శ్రీనివాసులు, పర్చూరు డిఇ ఎన్.రమేష్, అకౌంట్స్ ఆఫీసర్‌సుబ్బారావు, వివిధ మండలాల ఎఇలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకొని..

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి : కలెక్టర్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ విజయ కష్ణన్ ఓటర్లకు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశం హాలులో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కుల ,మత, రాజకీయాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల జరిగే రోజు ఓటు హక్కును వినియోగించుకో లేక పోతే పాలకులను ప్రశ్నించే హక్కు ఉండదన్నారు. ఎన్నికల జరిగే రోజు కష్టం అనుకోకుండా పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల గుర్తింపు కార్డు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఎక్కువ సార్లు ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్‌ను కలెక్టర్ విజయ కష్ణన్ ,జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు సన్మానించారు. జిల్లాలో కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లు కు ఇపికె కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వ్యాసరచన, వకత్వ ,ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ముందుగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివజ్యోతి, కలెక్టరేట్ ఎన్నికల సూపరిండెంట్ సుశీల తదితరులు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా బుధవారం సంతనూతలపాడు హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

శీలం శ్రీనివాసరావు, భూముల రీసర్వే డిటీ సుష్మ, సీనియర్ అసిస్టెంట్ బత్తుల శ్రీనివాసరావు, ఎఎస్ఒ సుధాకరరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. రామారావు, పీడీ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** ప్రతి ఓటరు ప్రజాసామ్యాన్ని పరిరక్షించుకోవాలని స్థానిక శ్రీకడియాల యానాదయ్య ప్రభుత్వ జునియర్ కళాశాల ప్రన్సిపల్ కె. వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. లక్ష్మి నారాయణ, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, కళాశాల ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **యద్దనపూడి :** తహశీల్దారు కార్యాలయం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దారు వెంట రెడ్డి మాట్లాడుతూ ఓటు విలువైనదని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కష్ణ కుమారి,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రమీల, విఆర్ఒ జ్యోతిరావు, కార్యాలయ సిబ్బంది జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **పంగులూరు :** ఓటు ఎంతో విలువైనదని ,దాని వినియోగంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వ్యవహరించాలని పంగులూరు గ్రామ రెవెన్యూ అధికారి చెంపయ్య తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం ఓటర్ల దినోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓటర్ల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ అనంతలక్ష్మి, మహిళా కానిస్టేబుల్ సంధ్య యోహోను ,వినోద్ బా1బు, ప్రసన్నకుమార్ ,కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ఇంకొల్లు రూరల్ :**జాతీయ ఓటర్ల దినోత్సం సందర్భంగా పోలింగ్ బూత్‌ల వద్ద బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్ల చేత ప్రమాణం చేయించారు. అనంతరం మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఓటరు ప్రాముఖ్యతను గురించి తహశీల్దారు పి.బ్రహ్మయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఉప విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్, ఎంఆర్ఐ లక్ష్మి, రెవెన్యూకార్యాలయ సిబ్బంది, బిఎల్ఒలు పాల్గొన్నారు. **పర్చూరు :** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి బొమ్మల సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారం చేపట్టి ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.నెహ్రుబాబు, ఎంపిడి జి.లక్ష్మీదేవి, ఎంఇఒ డి.నాగేశ్వరరావు, ఎన్నికల డిటీ వాసుదేవరావు, వైఆర్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఈదర రాజశేఖర్, డిగ్రీ కళాశాల, ఆక్స్‌ఫర్డ్, వైఆర్ హైస్కూలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **అద్దంకి :** ఓటు వజ్రాయుధం లాంటిదని తహశీల్దారు జివి.సుబ్బారెడ్డి తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందిరెడ్డి శ్రీనివాసరావు మురళీకష్ణ , కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు , చప్పిడి వీరయ్య, ఉబ్బా దేవపాలన, పసుపులేటి ఆంజనేయులు, మన్నెం త్రిమూర్తులు , నర్రా శ్రీలక్ష్మి,షేక్ మహమ్మద్ రఫీ , చెన్నుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

అంగన్‌వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలి

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-వెలిగండ్ల

అంగన్‌వాడీలకు ఫేస్ యాప్ రద్దు చేసి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్యాట్యూటీ ఇవ్వాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని పరిధిలోని గర్భిణులు , బాలింతలు, చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయక పోవడం దారుణమని తెలిపారు. టిఎలు, డిఎలు కూడా సక్రమంగా చెల్లించడం లేదని తెలిపారు. అనంతరం గ్రేడ్-1 సూపర్‌వైజర్ పార్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గొర్రెముచ్చు సలోమి, సెక్టార్ లీడర్లు రెడ్డెం తిరుపతమ్మ, ఎం.పార్వతి, రాయల ఆదిలక్ష్మి, ప్రమీల, శారద, నారాయణమ్మ, అరుణ, మిరియమ్మ, మాధవి, మహేశ్వరి, అనసూర్య, రమాదేవి, చెంచుకుమారి, ఆదిలక్ష్మి, సుజాత, మరియమ్మ పాల్గొన్నారు. **మద్దిపాడు :** అంగన్‌వాడీలపై అధికారుల వేధింపులు అరికట్టాలని సిఐటియు జిల్లా నాయకుడు

మద్దిపాడులో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

బంకా సుబ్బారావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బంకా సుబ్బారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి, ఎన్.ధనలక్ష్మి, ఎ.మేరీ, రామాంజమ్మ, రాజకుమారి ప్రభావతి, స్వాతి పద్మావతి, సంధ్య పాల్గొన్నారు. **అమృతలూరు :** అంగన్‌వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేసి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని కోరుతూ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా నాయకుడు జి. సుధాకర్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బి. అగస్టీన్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీలు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా నాయకురాలు బసవమ్మ, ఐసిడిఎస్ ప్రాజెక్టు నాయకులు .ఎం. రత్నకుమారి, కె.పద్మ, సుజాత, పద్మావతి, సరళ. నీరజ, పాల్గొన్నారు. **కనిగిరి :** అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం

అమృతలూరులో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఫేస్ యాప్‌ను రద్దు చేయాలన్నారు. పర్యవేక్షణ పేరుతో వేధజంపులు ఆపాలని కోరారు. సంపూర్ణ పోషణ మెనూఛార్జీలు పెంచాలన్నారు. వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జివి.రవికుమారి, పి.రామసుబ్బులు, విఎస్.మహాలక్ష్మి, టి.లలిత,పి.రాజ, ఎస్‌కె.రుబియా ,కె.లక్ష్మీ,కె.అమృత,పి. అనురాధ తదితరులు పాల్గొన్నారు. **సంతమాగులూరు:** అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాని కోరుతూ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు పేస్‌యాప్‌ను రద్దు చేయాలన్నారు. ప్రతి శుక్రవారం పిహెచ్‌సి మీటింగును రద్దు చేయాలన్నారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టిఎ, డిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాణి, నాగమణి, చిన్నమ్మాయి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

చిన్నయ్య మృతికి మంత్రి నివాళి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని ఐనముక్కల గ్రామంలో నివాసం ఉండే వార్త రిపోర్టర్ డిపి యేసయ్య తండ్రి చిన్నయ్య (103) అనారోగ్యంతో బుధవారం మరణించాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చిన్నయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో గంటా వెంకట రమణారెడ్డి, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, విలేకర్లు, నాయకులు పాల్గొన్నారు. యర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కూడా చిన్నయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాబు, గురవారెడ్డి, వెంకటశరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీతో ప్రజలను ఆకట్టుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని నాయుడు బజారులో కీర్తన గోల్డ్ లోన్స్ బ్రాంచిని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు ఉపయోగపడతాయన్నారు. తక్కువ వడ్డీతో ప్రజలను ఆకట్టుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో కీర్తన గోల్డ్ లోన్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ బ్రహ్మానందరెడ్డి, డైరెక్టర్ శివరామిరెడ్డి, క్లస్టర్ మేనేజర్ కృష్ణారెడ్డి, మార్కాపురం బ్రాంచి మేనేజర్ వి.రవీంద్రనాథ్, సిబ్బంది షురక్, కందుల బాల గురవయ్య, అక్కల మేరి స్నేహ పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి

దోర్నాల పట్టణంలో బుధవారం ఏబిఎం ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ద్వారా 50 మంది మహిళ లకు ఒక్కొక్కరికి రూ.10 వేలు విలువ చేసే కుట్టుమిషన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఏబిఎం ట్రస్టు చేస్తున్న సేవలను కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని ట్రస్టులు పేదలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో ఫిలిం డైరెక్టర్ జాన్‌బాబు, సర్పంచ్ హారిక, గంటా వెంకట రమణారెడ్డి,అమిరెడ్డి రామిరెడ్డి, వర్ధన్ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు చెయ్యాలి, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి రామకుమారి అన్నారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలోని అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమండ్లతో కూడిన వినతి పత్రం కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని బుధవారం గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్

గిద్దలూరులో అర్జీ ఇస్తున్న అంగన్‌వాడీలు

యర్రగొండపాలెంలో అర్జీ ఇస్తున్న అంగన్‌వాడీలు

ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా పిలుపులో భాగంగా గిద్దలూరు ఐసిడిఎస్ ఆఫీసు దగ్గర ధర్నా నిర్వహించారు. ధర్నాలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు డి.స్వర్ణకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మున్నా లక్ష్మీదేవి, విజయలక్ష్మి, వరలక్ష్మి, ఎస్‌కె.రహమత్, బి.జయలక్ష్మి, భారతి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది: తహశీల్దార్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఓటు హక్కు వజ్రాయుధం లాంటి దని తహశీల్దార్ కె.రవీంద్రారెడ్డి అన్నా రు. బుధవారం జాతీయ ఓటర్ల దినో త్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తహశీల్దార్ కె.రవీంద్రారెడ్డి మాట్లా డారు. అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలలో ఇద్దరు సీనియర్ ఓటర్లను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ముందుగా యర్రగొండపాలెం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె రవీంద్రారెడ్డి, ఎలక్షన్ డిటి సువర్ణ, ఎంఈఓ పి ఆంజనేయులు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ విజయకుమార్, ఆర్ఐ రామకృష్ణ, సిబ్బంది బ్రహ్మయ్య, చిన్న వెంకట సుబ్బయ్య,రత్నం, బుజ్జి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: ఓటు హక్కు ప్రజా స్వామ్యానికి వజ్రాయుధం వంటిదని దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ మక్బూల్ హుస్సేన్ అన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భం గా బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు మరి యు పట్టణంలోని నటరాజ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో అధ్యాపకులు పి రోహిణి డి శ్రీక్షావలి, రవికుమార్ పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన రిలే దీక్ష

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రిలే దీక్షలో పాల్గొన్న కార్మికుడు, కుటుంబసభ్యులు

గిద్దలూరు మండలం ఆదిమూర్తి పల్లె గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికుడు కె.పుల్లయ్యను అక్రమంగా గ్రామ సర్పంచ్, కార్యదర్శి విధుల నుంచి తొలగించటంతో ఆ కార్మికుడిని విధుల్లోకి తీసుకోవాలని గిద్దలూరు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట పుల్ల య్య కుటుంబ సభ్యులు తలపెట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారానికి మూడవ రోజుకు చేరింది. ఈ దీక్షకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు జి.నాగయ్య, ఎం. మురళి మాట్లాడారు. ఈ సమస్య పై సిఐటియు నాయకులు గిద్దలూరు ఎంపిడిఒతో చర్చించగా గ్రామ సర్పంచి ఒప్పుకోవట్లేదని ఈ సమస్యపై చేయ గలిగేది ఏమీ లేదని చేతులెత్తేశారని, మరి గ్రామంలో పారిశుధ్యం విధులు నిర్వహిస్తున్న కార్మికున్ని సర్పంచి రాజకీయ కారణాలతో తొలగిస్తే ఆ కార్మికుడు ఎవరితో చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు జి.ఆనందరావు, నరసయ్య, ప్రభాకర్, సిఐటియు జిల్లా నాయకులు టి.ఆవులయ్య, మండల కార్యదర్శి బి.నర్సింహులు, పుల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

ఉచితంగా కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా డాక్టర్ చైతన్య కృష్ణ అధ్యక్షతన కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ ఎల్ వి చంద్రశేఖర్ సెంటర్‌లో వృద్ధులకు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం వచ్చే నెల 11వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. 58 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, సిహెచ్ఓ సునీత, ఎఎన్ఎం భారతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న దామచర్ల సత్య

'వెంకటేశ్వర్లు' కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-సింగరాయకొండ

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చీమకుర్తి వెంకటేశ్వర్లు మతి చెందిన విషయం విదితమే.. బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ (సత్య) వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన సతీమణి మాజీ ఎంపీపీ చీమకుర్తి రవణమ్మను, ఆయన కుమారుడు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కన్నను, మాజీ తెలుగు యువత అధ్యక్షులు చిమకుర్తి శ్రీకాంత్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. సత్య వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమ్మడిశెట్టి రామారావు, చీమకుర్తి రమేష్, చీమకుర్తి కమలాకర్, ఒలేటి రవిశంకర్‌రెడ్డి, మేకల నరేష్, వికతి తిరుపతిరావు, వెంకటేష్ చౌదరి ఉన్నారు.

'సిఎం జగన్‌కు భరోసాగా ఉండాలి'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బీసీలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అని, ఆయనకు మనమంతా భరోసాగా నిలబడాలని యర్రగొండపాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో దొంతా కిరణ్‌గౌడ్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించడంలో బీసీల పాత్ర ప్రధానమైనదని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన

మంత్రి సురేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం దోర్నాలలోని రెండో సచివాలయం పరిధిలోని ఏబిఎం పాలెంలో వైసీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి లబ్దిదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని, సమస్యలు పరిష్కరించేందుకే మీ వద్దకు వచ్చానని చెప్పారు. సంక్షేమ పథకాలు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సకాలంలో అందిస్తున్నారా? లేదా? అని ఆరా తీశారు. కాగా పలువురు తమ సమస్యలను మంత్రి దష్టికి తీసుకురాగా వాటిని సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నా టీడీపీ నాయకులు ఓర్వలేకనే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదంతా రాష్ట్రంలోని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. అర్హత కలిగిన వారందరికీ పార్టీలకు, రాజకీయాలకు, వర్గాలకు, మతాలకు, కులాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి,షేక్ అబ్దుల్ మజీద్, అమిరెడ్డి రామిరెడ్డి, గంటా గురవారెడ్డి, జోగి వెంకట నారాయణ, సర్పంచులు పవన్‌కుమార్, వెంకటేశ్వర్లరెడ్డి, వెన్నా కాశిరెడ్డి, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

అవార్డు అందుకుంటున్న సాయిశ్రీ

'సాయి శ్రీ'కి రాష్ట్ర ఉత్తమ బిఎల్ఓ అవార్డు

ప్రజాశక్తి-సింగరాయకొండ

మండలంలోని శానంపూడి సచివాలయానికి చెందిన నాదెండ్ల సాయిశ్రీ రాష్ట్రస్థాయి ఉత్తమ బిఎల్‌వోగా అవార్డుకు ఎంపికయ్యారు. ఆ అవార్డును బుధవారం నాడు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి, రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా ద్వారా అందుకున్నారు. నాదెండ్ల సాయిశ్రీని తహశీల్దార్ సిహెచ్ ఉష అభినందించారు.

రథం ఏర్పాటుకు ఎమ్మెల్యే విరాళం

ప్రజాశక్తి-దరిశి

విరాళం అందజేస్తున్న మద్దిశెట్టి

దరిశి శివాలయంలో నూతన రథం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ రూ.2,01,116 విరాళంను శివాలయం చైర్మన్ ఎన్ శివప్రసాద్‌కు అందజేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో నగదను అందించారు. అనంతరం మండలంలోని లంకోజనపల్లి సర్పంచ్ కొరివి చినకోటయ్య మనుమరాలిను ఎమ్మెల్యే మద్దిశెట్టి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వైవిసుబ్బయ్య, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, జిల్లా ఎంపిటిసి సంఘం అధ్యక్షులు బండిగోపాల్‌రెడ్డి, ఎంపిటిసి ముసలయ్య పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి ప్రభుత్వం కృషి

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి

ప్రజాశక్తి-ముండ్లమూరు

మహిళాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం పాటుపడుతోందని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పసుపుగల్లు పంచాయతీలోని చింతలపూడి గ్రామంలో మూడో రోజు బుధవారం గడపగడపకూ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జెడ్‌పిటిసి రత్నరాజు, మండల ఇన్‌చార్జి రాంబాబు, ఎంపిడిఓ కుసుమకుమారి, రీ షఉట్ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రవికాంత్, ఎపిఎం హనుమంతరావు, ఏపిఓ కొండయ్య పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ప్రాంగణ ఎంపికలో జార్జి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాలలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఆ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ కాడ్‌నెస్ట్ నిర్వహించిన ఈ ఎంపికలో జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. కంపెనీ సీనియర్స్, క్యాంపస్ రిలేషన్‌షిప్ మేనేజర్లు నయన్‌కుమార్, హర్షా బృందం ఈ ఎంపికలను చేపట్టింది. ఈ ఎంపికలో ఎంపికైన వారు తమ అనుబంధ కంపెనీల్లో కూడా ఉద్యోగాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ ఎంపికలో ఎనిమిది మంది ఉద్యోగాలు సాధించినట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ కుమార్ తెలిపారు. వార్షిక వేతనం రూ.4 లక్షలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్ ఆదిమూలపు విశాల్, జార్జి విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ ఆదిమూలపు సతీష్, ప్రిన్సిపల్, డీన్ అకడమిక్స్ మరియు వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

మాస్టర్‌ప్లాన్ అమలయ్యేలా చూడాలి: కొల్లా

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కొత్తగా రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌ను నగరంలో పక్కాగా అమలయ్యేలా చూడాలని ఒంగోలు సిటిజన్ అధ్యక్షులు కొల్లా మధు రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ఒక ప్రకటనలో కోరారు. ఒంగోలు మున్సిపాలిటీగా ఏర్పడి 136 సంవత్సరాలు, కార్పొరేషన్‌గా ఏర్పడి 10 సంవత్సరాలు అయ్యిందన్నారు. ఇన్నాళ్లయినా నగరంలో ఉండాల్సిన మౌళికమైన అభివృద్ధి లేకపోవడం విచారకరమన్నారు. ఇతర జిల్లాల్లోని నగరపాలక సంస్థల్లో జరిగిన అభివృద్ధితో పోలిస్తే ఒంగోలులో కనీసం 30 శాతం కూడా అభివృద్ధి లేదన్నారు. గతంలో నగరంలో ఐదుసార్లు మాస్టర్‌ప్లాన్‌లు రూపొందించారని, ఇప్పుడు మరళా రూపొందించారని తెలిపారు. ఆ మాస్టర్‌ప్లాన్‌లు పక్కాగా అమలుకావడం లేదన్నారు. పర్యావసానంగా ఇరుకు రోడ్లు, ట్రాఫిక్ సమస్యతో నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నగరంలో రోడ్ల అభివృద్ధి, సుందరీకరణమీద నేతలు దృష్టి పెట్టాలని కోరారు.

మార్చిలో ఇళ్లపట్టాలు పంపిణీ: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని

నగరంలో ఇళ్లులేని పేదలు 25 వేల మందికి మార్చిలో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం 31వ డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. అందులో భాగంగా నగరంలో 25వేలమందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సంకల్పించామని తెలిపారు. ఇందుకోసం రూ.200 కోట్లు ఖర్చవుతోందని చెప్పారు. ఎంత ఖర్చయినా పేదలకు పట్టాలు ఇవ్వాలని సిఎం ఆదేశించడం జరిగిందన్నారు. నగరంలో జరిగే ఇళ్ల పట్టాల పంపిణికి సిఎం కూడా వస్తారని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా మార్చిలో ఇళ్లపట్టాలు ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, స్థానిక కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మికుల తరపున

పోరాడే అభ్యర్థులను గెలిపించుకుందాం

ప్రజాశక్తి-కురిచేడు

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉద్యోగ, కార్మిక వర్గాల సమస్యలపై పోరాడుతున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందామని యుటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. కురిచేడులో బుధవారం జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌కె షబ్బీర్, అన్నెం శ్రీనివాసరెడ్డి, డి జాన్‌బాబు, ఎం గౌస్‌బాషా, ఎం శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరెడ్డి, డి లక్ష్మయ్య, యు అంకయ్య పాల్గొన్నారు.

ప్రగతిశీల ప్రభుత్వాల ఏర్పాటులో యువతే కీలకం

సబ్ కలెక్టర్ మాధవన్

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మాధవన్

దేశ పురోభివృద్ధిలోనూ, ప్రగతిశీల ప్రభుత్వాలను ఎంపిక చేసుకోవడంలోనూ విద్యావంతులైన యువతదే కీలక పాత్ర అని మార్కాపురం సబ్ కలెక్టర్ ఎస్.మాధవన్ పేర్కొన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలకు సబ్ కలెక్టర్ మాధవన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యావంతులు డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, డాక్టర్ ముతకపల్లి రామిరెడ్డిలను సబ్ కలెక్టర్ ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్, ఎన్నికల డిప్యూటి తహశీల్దారు ఎస్ చంద్రశేఖరర్‌రావు, మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, టిపిఒ కెవిఎస్‌ఆర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

దరిశి: ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని తహశీల్దారు శ్రావణ్‌కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టరు ఉమాదేవి, ఎంఇఒ కె. రఘురామయ్య, డిటి ఎ. రవిశంకర్, ప్రిన్సిపాల్ కోటయ్య పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించాలి

మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

తిరుమల తిరుపతి దేవస్థానం తరువాత రథసప్తమి వేడుకలు ఒక్క మార్కాపురంలో మాత్రమే అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ఏడాది కూడా వేడుకలను వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి కోరారు. ఈ నెల 28న నిర్వహించనున్న రథ సప్తమి వేడుకల సందర్భంగా పలు శాఖల అధికారులతో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడారు. మార్కాపురం పట్టణంతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ వేడుకలను తిలకించేందుకు రానున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వెండి రథంపై ఈ వేడుకలు జరుగుతున్నందున మార్కాపురంలోని నిర్వహించే రథసప్తమి వేడుకలకు ప్రత్యేకత ఉందన్నారు. వేలాదిగా జనం రానున్నారని, ఎలాంటి అపశృతి చోటు చేసుకోకుండా పోలీసులు అత్యధికంగా కష్టపడాల్సి ఉందన్నారు. ముఖ్యంగా తోపులాటలకు ఆస్కారం లేకుండా చేయాలన్నారు. రథ సప్తమి వేడుకల సందర్భంగా రథం తిరిగే నాలుగు మండపాల చుట్టూ వ్యాపారాలు ఒక్క రోజు నిలుపుదల చేసుకుంటే వీధులన్నీ విశాలంగా ఉంటాయన్నారు. ఎలాంటి తొక్కిసలాట జరగదన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు విద్యుత్ వైర్లను సరిచేయాల్సి ఉందన్నారు. రథం ఊరేగింపు సమయంలో విద్యుత్ సిబ్బంది కీలకంగా వ్యవహరించాలన్నారు. పలువురు ప్రముఖులు ఈ వేడుకలకు రానున్నారన్నారు. పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సంయుక్తంగా పనిచేసి రథ సప్తమి వేడుకల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఏర్పాట్లు ఎలా ఉండాలనే అంశాలపై సబ్ కలెక్టర్ మాధవన్, డిఎస్‌పి ఎం.కిశోర్‌కుమార్, సిఐ ఎం.భీమానాయక్, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పెనుగొండ కేశవరావు, రథ సప్తమి వేడుకల కమిటీ చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్, మార్కాపురం తహశీల్దారు వి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'గడపగడపకూ..'తో

ప్రజలకు ఒరిగిందేమీ లేదు..

జనసేన నగర అధ్యక్షులు మలగా రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జగన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని 38వ డివిజన్ కార్పొరేటర్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం, పోలీసు, సచివాలయ ఉద్యోగులు ఉద్యోగ విధుల్లో లేకుండా మొత్తం స్టాఫ్ గడపగడపకూ వెళ్లి వైసిపి నేతల జపం చేయడం సిగ్గుచేటని తెలిపారు. ఉద్యోగులు లేక ప్రభుత్వ కార్యాలయాల్లో కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. నగర కమిషనర్ నుంచి సచివాలయ ఉద్యోగుల వరకు గడపగడపకూ కార్యక్రమంలోనే రోజువారీ సమయం గడుపుతున్నారని తెలిపారు. పోలీసుల తీరు కూడా అలాగే ఉందని చెప్పారు. సిఐ క్యాడర్ నుంచి కానిస్టేబుల్ వరకు గడపగడపకూ కార్యక్రమంలో నేతల వెంట ఉంటూ ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. పనిమీద ఏదైనా ఆఫీసుకు వెళితే అక్కడ పట్టించుకునే వారు కానరావడం లేదన్నారు. నగరంలో జరుగుతున్న గడపగడపకూ కార్యక్రమంలో ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయని, ప్రతి డివిజన్‌లో ప్రజలు వారి సమస్యల మీద నేతలను నిలదీస్తున్నారని తెలిపారు. నాలుగేళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రజలు అడుగుతున్నారని వివరించారు. గడపగడపకు కార్యక్రమం పేరుతో పోలీసుస్టేషన్‌లలో కనీసం ఫిర్యాదు తీసుకునే వారు కూడా అందుబాటులో ఉండటం లేదని, పర్యవసానంగా ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారు వెనుదిరగాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు.

కార్యదర్శి నరేంద్రబాబుకు బెస్ట్ బిఎల్ఓ అవార్డు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని అనంతవరం గ్రామపంచాయతీ కార్యదర్శి మక్కెన నరేంద్రబాబుకు ఉత్తమ బూత్ లెవెల్ అధికారి అవార్డు దక్కింది. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జేసీ అభిషిక్త్ కిషోర్, జిల్లా జడ్జి ఎ భారతి, డిఆర్ఓ పలువురు జిల్లా అధికారుల సమక్షంలో నరేంద్రబాబుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

మండలాన్ని అభివృద్ధి చేస్తా: ఎంపిపి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని ఎంపిపి ముడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా అధికారులు పని చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, ఎంపిడిఓ ఈశ్వరమ్మ, వైస్‌ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి

ప్రజాశక్తి-దరిశి

ఫిబ్రవరి 11న జాతీయ లోకాదలత్ సందర్భంగా న్యాయవాదులు ఎక్కువ కేసులు పరిష్కరించాలని లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జిఎల్‌వి ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక కోర్టులో న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి.. మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు చెన్నకేశవులు, రవీంద్రబాబు, శ్రీనివాసశాస్త్రి, దుర్గారావు, మనోరమ పాల్గొన్నారు.

కొంగలవీడులో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గిద్దలూరు

మండలంలోని కొంగలవీడు గ్రామంలో శాంతిరాం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. 85 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం కొంగలవీడు సర్పంచ్ ప్రసన్న లక్ష్మి, వైసీపీ నాయకులు భూపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కొంగలవీడు గ్రామం మరియు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పంటలకు సమృద్ధిగా నీరు సరఫరా చేయాలి

రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు

ప్రజాశక్తి - పంగులూరు

సాగర్ నీరు రైతుల పొలాలకు సమృద్ధిగా అందే వరకూ సరఫరా చేయాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు డిమాండ్ చేశారు. పంగులూరులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల ఇప్పుడు మొక్కజొన్న ,మిర్చి పంటలు బెట్టకు వస్తున్నాయని తెలిపారు. ఈ దశలో పంటలకు నీటి అవసరం ఉందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ,సాగుచేసిన పంటలకు ఇప్పుడు పంటలకు సాగునీరు సక్రమంగా అందక పోతే రైతులు పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. గత నాలుగేళ్లుగా మిర్చి పంట తెగుళ్ళ భారీ పడి రైతులు లక్షలాది రూపాయలు నష్టపోయినట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా పంటలకు తెగుళ్ల సోకినట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో సాగునీరు లేకపోతే పంటలు పూర్తిగా దెబ్బతింటా యని తెలిపారు. అధికారులు వారాబంధి విధానం ద్వారా ద్వారా సాగర్ నీళ్లు ఇస్తామని చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి సాధ్యం కావడం లేదని తెలిపారు. పంగులూరు మండలంలోని కొప్పెరపాడు, తక్కెళ్ళపాడు, చందలూరు, నూజెళ్లపల్లి,కొండమూరు తదితర గ్రామాల్లో సాగు చేసిన మిర్చి, మొక్కజొన్న, పత్తి పంటలు ఇప్పుడు నీటి అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఆయా గ్రామాల్లో సుమారు 2,500 ఎకరాల్లో మిర్చి, సుమారు 2.000 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేసినట్లు తెలిపారు. తక్షణమే ఆ పంటలకు సాగునీరు అందించాలన్నారు. ఈ విషయమై ఎన్ఎస్‌పి అధికారులను అడిగితే బుధవారం నుంచి 300 క్యూసిక్కుల నీరు పవిడిపాడు మేజర్‌కు సరఫరా చేస్తామని చెప్పినట్లు తెలిపారు. అయితే మూడు రోజులు మాత్రమే నీరు ఇస్తామని అధికారులు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ఎన్ఎస్‌సి అద్దంకి బ్రాంచ్ కెనాల్ ఇఇ ఉమామహేశ్వరరావుతో మాట్లాడి ఆరు రోజులు పాటు నీటి సరఫరా చేయాలని తాము కోరగా అందుకు ఇఇ అంగీకరించినట్లు రామారావు తెలిపారు. ఆరు రోజులు పాటు నిరాటంకంగా సాగునీరు ఇచ్చి ,రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. రైతులు కూడా సంయమనం పాటించి నీటిని వృథా చేయకుండా అవసరమైన పొలాలకు ఉపయోగించుకోవాలన్నారు.

నూతన వరుడిని ఆశీర్వదిస్తున్న దామచర్ల సత్య

వివాహ వేడుకల్లో దామచర్ల సత్య

ప్రజాశక్తి- జరుగుమల్లి

మండల పరిధిలోని దావగూడూరు గ్రామానికి చెందిన పాలడుగు వెంకటేశ్వర్లు అరుణ దంపతుల కుమారుడు రవీంద్ర వివాహ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొని నూతన వరుడు రవీంద్రను ఆశీర్వదించారు. అనంతరం చిరికూరపాడు గ్రామానికి చెందిన నంబూరి రోశయ్య మనవడు వీరమోసు సాయిచంద్ వివాహం సదర్భంగా వారి నివాసానికి వెళ్లి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, మండల ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, పెదబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, గుండపనేని వెంకటేశ్వర్లు, గుండపనేని బాలకృష్ణ, నలదల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి శిక్షణా తరగతులు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-రేపల్లె

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

రేపల్లెలోని మైనేని సీతారామయ్య కల్యాణ మండపంలో ఫిబ్రవరి 4,5,6 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రజా నాట్యమండలి రాష్ట్ర శిక్షణా తరగతులు జయప్రదంచేయాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ కోరారు. శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం కలిగి అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చే నాయకులు ఎదిగిన రేపల్లెలో ప్రజానాట్యమండలి రాష్ట్ర శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర నలుమూలల నుంచి 200 మంది కళాకారులు హాజరు కానున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారి రేపల్లెలో నిర్వహిస్తున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర శిక్షణా తరగతులు జయప్రదం కావటానికి ప్రజలంరదూ తోడ్పాటు నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రేపల్లె పట్టణ కమిటీ ,ప్రజానాట్యమండలి నాయకులు, సిపిఎం నాయకులు కె.రమేష్ బాబు, వై.కిషోర్, జె.ధర్మరాజు, కెవి. లక్ష్మణ రావు, బి.నాగరాజు,ఎం.సూర్య పాల్గొన్నారు.

ఉత్తమ సూపర్ వైజర్‌గా పుష్పలత

అవార్డు అందుకుంటునన పుష్పలత

ఇంకొల్లు రూరల్ : పర్చూరు నియోజకవర్గ ఉత్తమ సూపర్ వైజర్‌గా ఇంకొల్లు ఎఎస్ఒ పుష్పలత ఎంపికయ్యారు. బాపట్ల ఆర్‌డిఒ కె.లక్ష్మీశివజ్యోతి చేతుల మీదుగా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన పుష్పలత అవార్డును అందుకున్నారు. ఉత్తమ బిఎల్‌ఒగా కె.అరుణకుమార్ నాగండ్ల విఆర్‌ఎ జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న వారిని తహశీల్దారు పి.బ్రహ్మయ్య, డిటీ గీతారాణి, ఎంఆర్ఐ లక్ష్మి తదితరులు అభినందించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

విద్యుదీకరణను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగనన్న కాలనీలలో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారుల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో విద్యుత్, నీటి సరఫరాను బుధవారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేసుకునేందుకు అన్ని విధాల సహాయ సహాకారాలు అందిస్తు న్నామన్నారు. ఇళ్ల నిర్మాణం చేసుకోలేని వారికి స్వచ్ఛంద సంస్థ సహాకారంతో ఇంటి నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల అభ్యున్నతికి అనేక రకాల పథకాలు అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ డైరక్టర్ జూపల్లి ఏడుకొండలు, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసఫ్, ఎఎంసి మాజీ చైర్మన్ గుజ్జుల రమణా రెడ్డి, మాజీ జడ్‌పిటిసి సాయి రాజేశ్వరరావు, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ వలి, వైసిపి మండల మాజీ కన్వీనర్ జి శ్రీను, గూడూరి వినోద్ కుమార్, గౌస్, ఫిరోజ్, గృహనిర్మాణశాఖ ఎఇ వెంకట రెడ్డి, విద్యుత్ సిబ్బంది, వైసిపి నాయకులు రాములేట ిమస్తాన్, ముల్లా బ్రదర్స్ పాల్గొన్నారు.

అనిల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే స్వామి

అనిల్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం పొందూరు గ్రామ ఉపసర్పంచి, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి కాట్రగడ్డ అనిల్‌కు టిడిపి నాయకులు ఘన నివాళు లర్పించారు. పొందూరు గ్రామంలో అనిల్ సంస్మరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అభివద్ధికి అనిల్ చేసిన సేవలు ఎవరు మరువలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల,పట్టణ టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, ఐటిడిపి మండల కార్యనిర్వాహక కార్యదర్శి తగరం సుమన్, గ్రామ సర్పంచి పిల్లి కోటిలింగం, పంచాయతీ కార్యదర్శి యేజర్ల పద్మ, టిడిపి నాయకులు ఏలూరి రాంబాబు, పోకూరి రవీంద్రబాబు, పోటు శ్రీనివాసమురళి,దగ్గుమాటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జడ్‌పిటిసి భవనం శ్రీలక్ష్మి శ్రీనివాసరెడ్డి దంపతులు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం దాతలను డిప్యూటీ డిఇఒ కిరణ్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎంపిటిసి షక్ హాయేషాబుడే, రావి పేరయ్య, సయ్యద్ సుబాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు ఓకే.. నేడు బ్రేక్..

- నిధులు రాక నిలిచిన పనులు
- అసంపూర్తిగా భవన నిర్మాణాలు
- గడ్డ కట్టిన సిమెంట్

ప్రజాశక్తి-శింగరాయకొండ

పాత శింగరాయకొండ హై స్కూల్‌లో పూర్తి కాని భవనం

ప్రభుత్వ పాఠశాలను అభివద్ధి చేసేందుకు ప్రభుత్వం నాడు- నేడు పథకాన్ని ముందుకు తీసుకొచ్చింది. ఈ పథకం నాడు బాగుందని అన్నారు. నేడు ఉత్తుత్తిగానే ఉంది. శింగరాయకొండ మండలంలో నాడు-నేడు పథకం ద్వారా మొదటి విడతలో 37 పాఠశాలలను అభివృద్ధి చేశారు. రెండో విడతగా అభివృద్ధి చేసేందుకు మరో 37 పాఠశాలలను ఎంపిక చేసి పనులుకూడా ప్రారంభించారు. కొన్ని పాఠశాలల్లో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. స్లాబులు వేసిన తర్వాత కొన్ని పాఠశాలల్లో పనులు నిలిచి పోయాయి. మరికొన్ని పాఠశాలల్లో పునాదుల్లోనే పనులు నిలిచిపోయాయి. అధికారులు మాత్రం వారానికోసారి మీటింగ్ పెట్టి నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు రావటం లేదని ఉపాధ్యాయులు చెబు తున్నారు. రెండో విడత ఎంపిక చేసిన పాఠశాలల్లో శింగరాయకొండ బాలుర హైస్కూల్, పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ తోపాటు మరో 10 గ్రామపంచాయతీలో కలిపి మొత్తం 37 ప్రాథమిక పాఠశాలలు ఉనానయి. పనులు ప్రారంభించేందుకు పాఠశాలలకు సిమెంటు బస్తాలు అందజేశారు. పనులు చేపట్టని కారణంగా సిమెంట్ గడ్డకట్టి పోయినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రానందువల్లే అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. నిధులు నిధులు వస్తేనే పనులు పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. నాడు-నేడు పనులు ఆగిపోయి సిమెంట్ గడ్డకట్టి పోయిదంటే నాడు- నేడు దుస్థితి ఏమిటనే విషయం అర్థం అవుతుంది. పాఠశాలల వద్ద ఇటుకలు, సిమెంట్, ఇసుక సిద్ధంగా ఉంది. కూలీలకు ఇచ్చేందుకు డబ్బులు లేక పోవడంతో పనులు నిలిచి పోయాయి. నిధులు వస్తాయనే భావనతో కొన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొంత మేర అభివృద్ధి పనులు చేయించారు. చేసిన పనులకు నిధులు రాకపోవడంతో ఖాతా పుస్తకాలు పట్టుకొని ప్రధానోపాధ్యాయులు బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారు. ఏదీ ఏమైనా మండలంలో నాడు- నేడు పథకం ఉపాధ్యాయులకు అప్పులు, విద్యార్థులకు సమస్యలను మిగిల్చింది.

అర్జీ ఇస్తున్న యూనియన్ నాయకులు

పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

సిడిపిఒకు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీ వర్కర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఒంగోలు రూరల్ సిడిపిఒకు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పి.కల్పన మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ కి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ప్రకటించిన గ్రాడ్యుటీ 500000 అమలు చేయాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, మినీ సెంటర్‌లో క్లబ్ చేసే పద్ధతులను రద్దు చేయాలి వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కెవి సుబ్బమ్మ, పద్మ, హేమ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

గణతంత్రదినోత్సవ వేడుకలకు పోలీస్ బలగాలు నిర్వహించే కవాతు రిహార్సల్స్‌ను ఎస్‌పి మల్లికగర్గ్ పరిశీలించారు. ఇందులో భాగంగా ముందుగా గౌరవవందనం స్వీకరించి, జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కవాతు నిర్వహణలో కొన్ని సూచనలు చేశారు. అనంతరం అతిథుల గ్యాలరీలు, పౌరుల గ్యాలరీలు, స్టాల్స్, శకటాల ప్రదర్శన ప్రాంతాలను పరిశీలించారు. అతిథులు, ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో అన్నిరకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్‌పి వెంట ఎయస్‌పి అశోక్‌బాబు, డిఎస్‌పి బి.మరియదాసు ఉన్నారు.

రూ.లక్ష సొంత నిధులతో వేదికను ఏర్పాటు చేస్తున్న హెచ్‌ఎం కృష్ణ

'నాడు-నేడు'లో జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు

ఆదర్శవంతంగా శేషంవారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల

ప్రజాశక్తి-దర్శి

అవార్డు అందుకుంటున్న హెచ్‌ఎం

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి నాడు-నేడు పనులు ద్వారా దర్శి మండలానికి ఫేజ్-2లో రూ.35 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ పాటికే రూ. 25 కోట్ల రూపాయలు పనులు పూర్తి అయినట్లు ఎంఇఒ కాకర్ల రఘురామయ్య తెలిపారు. మరో రూ.10 కోట్లు ప్రభుత్వం విడుదల కావాల్సి ఉందన్నారు. మండలంలోని శేషంవారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలకు నాడు-నేడు క్రింద ఫేజ్-1లో రూ. 26 లక్షలు నిధులు కాగా అందులో రూ. 19 లక్షలు పనులు పూర్తి అయినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎంవి. కృష్ణ తెలిపారు. పేజ్-2లో ఐదు తరగతి గదులు కోసం రూ. 58,94,000 నిధులు మంజూరు కాగా రూ.14,26,000లకు పనులు పూర్తయినట్లు తెలిపారు. మొదటి దశలో జిల్లాస్థాయిలో స్వచ్ఛవిద్యాలయ ఉత్తమ పురస్కార అవార్డును కలెక్టరు దినేష్ కుమార్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు. మండలస్థాయి నాడు- నేడు పనులలో ఎంఇఒ కాకర్ల రఘురామయ్య కృషితో మొదటి దశలో ఉత్తమ అవార్డును ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ చేతులమీదుగా అందుకున్నామని తెలిపారు. పాఠశాలలో వేదిక లేనందువలన తన సొంత నిధులు రూ.లక్షతో వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు హెచ్‌ఎం కృష్ణ తెలిపారు.

పెద్దల సభకు మేధావులనే ఎన్నుకోండి

-జిల్లా ప్రముఖుల పిలుపు
- ప్రచార కరపత్రం ఆవిష్కరణ

ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పెద్దల సభకు మేధావులను ఎన్నుకోవాలని జిల్లా ప్రముఖులు పిలుపునిచ్చారు. పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న శాసనమండలి అభ్యర్థుల ప్రచార కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం స్థానిక ఎల్‌జిబి భవన్‌లో జరిగింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను గెలిపించాలని వారు జిల్లా ప్రజలను కోరారు. రాజకీయాలు కలుషితమవుతున్న నేపథ్యంలో సమాజహితమే లక్ష్యంగా పనిచేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ప్రజల గొంతుకగా ఉన్నారన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకు వచ్చి పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తున్నారని వారు తెలిపారు. శాసనమండలి బయట చిత్తశుద్ధితో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వివిధ సెక్షన్ల ప్రజానీకం చేస్తున్న ఉద్యమాలు,ఆందోళనలకు మద్దతుగా వారితో మమేకమై నిలిచారన్నారు. జిల్లా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లు పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రచార కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ యన్.రంగారావు, విద్యా శాఖ విశ్రాంత జేడీ టి.గోపాల్ రెడ్డి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ.వి. పుల్లారావు, విశ్రాంత జడ్పీ పిఇఒ జి.శేషయ్య, సిఐటియు జిల్లా నాయకులు దామా శ్రీనివాసులు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్. జయప్రకాష్ పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖరారు..తప్పని అసమ్మతి.!

- బాపట్ల జిల్లాలో ముందుగానే వైసిపి, టిడిపి అభ్యర్థులను ఖరారు చేసిన అధిష్టానాలు
- 'తగ్గేదేలే' అంటున్న వైసిపి అసమ్మతీయులు
- గుట్టుగా ఎన్నికల పనుల్లో 'దేశం' అభ్యర్థులు
- జిల్లాలో మొదలైన రాజకీయ వేడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికను దాదాపు ఖరారు చేయడంతో జిల్లాలో రాజకీయ వేడి మొదలయింది. అసెంబ్లీ ఎన్నికలు ఈ పర్యాయం గడువు కన్నా ముందుగానే వస్తాయన్న ప్రచారం ఉన్న నేపథ్యంలో ఇందుకు ఊతం ఇస్తూ గతంలో ఎన్నడూ లేని రీతిలో జిల్లాలో అధికార, ప్రతిపక్ష పార్టీలు చాలా ముందుగానే తమ అభ్యర్థుల ఎంపికలను పూర్తి చేయడంతో జిల్లాలో ఎన్నికల వేడి రాజుకున్నట్లయింది.

గతం లో జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోని చీరాల, అద్దంకి, పర్చూరు, రేపల్లే నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు గెలు పొందారు. బాపట్ల, వేమూరు నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులు గెలుపొందారు. ఇందులో చీరాల నుంచి టిడిపి తరపున గెలిచిన బలరామకృష్ణమూర్తి ఈ తరువాత కాలంలో వైసిపికి మద్దతు తెలిపారు. బలరాం కుమారుడు కరణం వెంకటేష్ జరుగనున్న ఎన్నికల్లో చీరాల నుంచి వైసిపి అభ్యర్థిగా ఖరారయ్యారు. గత ఎన్నికల్లో కోల్పోయిన అసెంబ్లీ స్థానాలను ఈసారి ఎలాగైనా సరే గెలవాలన్న ఆలోచనతో ఉన్న వైసిపి అధిష్టానం పర్చూరు, అద్దంకి, చీరాల, రేపల్లే స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. చీరాలలో గ్రూపుల పోరుకు స్వస్తి చెప్పేందుకు ఇక్కడ మాజీ ఎమ్మెల్యేగా ఉన్న ఆమంచి కృష్ణమోహన్‌ను పర్చూరుకు పార్టీ ఇన్‌ఛార్జిగా పంపారు. ఆయన రానున్న ఎన్నికల్లో పర్చూరు నుంచి వైసిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవాల్సి ఉంది. చీరాల వైసిపి టిక్కెట్‌ను ఆశిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీతకు అవకాశం లేదని పార్టీ నేతలు స్పష్టం చేశారు. చీరాలలో ఆమంచి వర్గీయులుగా ఉన్నవారు అలానే ఒక గ్రూపుగా ఉంటారా లేక పార్టీ అభ్యర్థి వెంకటేష్‌కు మద్దతు పలుకుతారో వేచిచూడాల్సి ఉంది. రానున్న ఎన్నికల్లో ఆమంచి చీరాల నుంచే పోటీ చేస్తారని ఆయన అనుచరులు నమ్ముతున్న నేపథ్యంలో వారు చీరాలలో అసమ్మతి గ్రూపుగానే ఉంటారని, అప్పటివరకు పోతుల సునీతను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తారని భావిస్తున్నారు. పర్చూరు నియోజకవర్గంలో ఇటీవలి కాలం వరకు వైసిపి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న రావి రామనాథంబాబు ఆమంచితో కలసి పనిచేస్తారా.. అసమ్మతి నేతగా ఉంటారా.. అన్నది కొంత కాలం తరువాత గానీ వెల్లడి కాదు. పర్చూరులో గత ఎన్నికల నాటి పరిస్థితులు రానున్న కాలంలో కూడా పునరావృతం అవుతాయని భావిస్తున్నారు. ప్రస్తుతంలో పర్చూరులో ఆమంచితో కలసి తిరుగుతున్న వారిలో అత్యధికులు రామనాథం బాబు వ్యతిరేకవర్గంగా ఉన్నవారే.. ప్రస్తుతానికి బయటకు కనిపించేలా ఎలాంటి అసమ్మతులు లేవు గానీ చాపకింద నీరులా అసమ్మతి అనేది ఉంటుందని భావిస్తున్నారు.

బాపట్లలో మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డితో సోమవారం సమావేశమైన రీజనల్ కోఆర్డినేటర్లు (ఫైల్)

ఇప్పటికీ కృష్ణచైతన్యనే వైసిపి అభ్యర్థి.!

అద్దంకి వైసిపి అభ్యర్థి ఎవరు అనే దానిపై గత కొంతకాలంగా పలు ప్రచారాలు జరిగాయి. కరణం వెంకటేష్ అద్దంకి నుంచి పోటీ చేస్తారని ప్రచారం చేశారు. సోమవారం జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చీరాల నుంచే కరణం వెంకటేష్ పోటీ చేస్తారని పార్టీ పెద్దలు స్పష్టం చేశారు. దీంతో సహజంగానే అద్దంకి నుంచి పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న బాచిన కృష్ణచైతన్య అక్కడ నుంచి ఎన్నికల బరిలో నిలవాల్సి ఉంది. ఈ మేరకు మంగళవారం జరిగిన అద్దంకి నియోజకవర్గ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ అద్దంకి నుంచి కృష్ణచైతన్య పోటీ చేస్తారని, మంచి మెజారిటీతో గెలిపించాలని చెప్పారు. కానీ రీజనల్ కో ఆర్డినేటర్లుగా సమావేశంలో పాల్గొన్న బీద మస్తాన్‌రావు, భూమన కరుణాకరరెడ్డి మాత్రం కృష్ణచైతన్య పేరు ప్రస్తావించకుండా అద్దంకి నుంచి జగనన్న నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించండి అని చెప్పారు. దీంతో పేరు ప్రకటించాలని చైతన్య అనుచరులు కోరారు. అయితే పార్టీ అధినేత జగన్ గతంలోనే చైతన్య పోటీ చేస్తారని చెప్పారని, ప్రత్యేకంగా తాము చెప్పాల్సిన పనిలేదన్నారు. రీజనల్ కోఆర్డినేటర్లు ఇద్దరూ చీరాల నుంచి అద్దంకి వస్తున్న సమయంలో కృష్ణచైతన్యకు వ్యతిరేకంగా ఉన్న అద్దంకి అసమ్మతి నేతలు నాగులుప్పలపాడు వద్ద కలిసి ఫిర్యాదు చేశారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న తమను కృష్ణచైతన్య పట్టించుకోవడం లేదని, నేటి సమావేశానికి తమకు ఆహ్వానం లేదని చెప్పారు. ఇక్కడి సమస్యలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళతామని, అందరూ కలసి పనిచేయాలని రీజనల్ కో ఆర్డినేటర్లు వారికి చెప్పారు. కృష్ణచైతన్యకు వ్యతిరేకంగా అసమ్మతి గళం కొంచెం గట్టిగానే వినిపించిన క్రమంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపలేదు. జిల్లా పార్టీ అధ్యక్షుడు మోపిదేవి అద్దంకి నుంచి కృష్ణచైతన్య పోటీ చేస్తారని చెప్పినా అందరిలో ఏదో సందేహం అలానే ఉండిపోయింది. చైతన్య అనుచరవర్గం కూడా తమ సామాజిక మాధ్యమాల్లో అద్దంకి నుంచి కృష్ణచైతన్య పేరు ఖరారు అయిందని చెప్పలేని పరిస్థితిలో ఉండిపోయారు. దీంతో అద్దంకి నియోజకవర్గ వైసిపి విస్తృతస్థాయి సమావేశం క్యాడర్‌ని ఆయోమయంలో పెట్టినట్లయింది. ఇక్కడ అసమ్మతి గళం బాగా వినిపించిన క్రమంలో కృష్ణ చైతన్య ఈ సమస్య నుంచి బయటపడాల్సి ఉంది.

బాపట్ల నుంచి మరోసారి ప్రస్తుత ఎమ్మెల్యే కోన రఘుపతి పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. కానీ గతంలో అక్కడ నుంచి ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన గాదె వెంకటరెడ్డి కుమారుడు మధుసూదనరెడ్డి టిక్కెట్ ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే కోనకు వ్యతిరేకంగా ఉన్నవారు ఈ సారి బాపట్ల టిక్కెట్ రెడ్లకే ఇవ్వాలన్న డిమాండ్‌తో ఉన్నారు. వీరంతా బాపట్లలో ఒక గ్రూపుగా ఉన్నారు. సోమవారం బాపట్ల వచ్చిన రీజనల్ కోఆర్డినేటర్లు బీద మస్తాన్‌రావు, భూమన కరుణాకరరెడ్డిలు బాపట్ల పటేల్‌నగర్‌లో ఉన్న గాదె వెంకటరెడ్డి, మరో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డిలను కలసి చర్చించారు. వారు తమ అసమ్మతిగళం వినిపించినట్లు తెలిసింది.

రేపల్లే నుంచి మరోసారి జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఉన్న మోపిదేవి వెంకట రమణ ఎన్నికల బరిలో నిలవనున్నారు. అంతకుముందు తన కుమారుడిని పోటీలో నిలపాలని భావించారు. కానీ పార్టీ అధినేత ఈ సారి సీనియర్లే పోటీలో ఉండాలని చెప్పడంతో పోటీకి సమాయత్తం అవుతున్నారు. వేమూరు నుంచి మంత్రి మేరుగ నాగార్జున తిరిగి పోటీ విషయమై సందిగ్ధత నెలకొన్నట్లు చెబుతున్నారు. మంత్రి నాగార్జున స్థానం మారడం గానీ, ఎంపీ అభ్యర్థిగా గానీ ఎన్నికల బరిలో ఉండవచ్చుని, ఈ స్థానం నుంచి డొక్కా మాణిక్యవరప్రసాద్ ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని తెలుస్తోంది. రేపల్లే, వేమూరు నియోజకవర్గాల్లో పైకి ఎలాంటి అసమ్మతి కనిపించనప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు పక్క చూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది.

అధికార వైసిపి అభ్యర్థుల పరిస్థితి ఇలా ఉండగా ప్రతిపక్ష దేశం పార్టీ నుంచి ఆరు నియోజకవర్గాల్లో అభ్యర్దులుగా ఖరారయిన నేతలు గుట్టుగా తమ ఎన్నికల పనిలో ఉన్నారు.